


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 2 జూన్ 2025 పేజీలు 8


# నేడు ప్రజావాణి రద్దు



## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్,2వ తేది సోమవారం లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించవల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం రోజు నిర్వహించవల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంవల్ల,హైదరాబాద్ జిల్లాకు చెందిన ఆర్జీదారులు ఏమాత్రం జిల్లా కలెక్టరేట్‌కు రావద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఖర్చుల నెల వచ్చేసింది..!

- స్కూళ్ల ప్రారంభంతో ఫీజుల మోత షురూ..
- ఒకవైపు సీజనల్ వ్యాధుల భయం..., మరోవైపు శుభకార్యాలు
- బడ్జెట్ భారంతో మధ్యతరగతి ప్రజలు దిగులు




హయత్ నగర్, మేజర్ న్యూస్‌ః మధ్యతరగతి ప్రజలకు ఖర్చుల నెల అనగానే గుండెలు గుబిల్లుమంటాయి. జూన్ నుంచే పాఠశాలలు ప్రారంభం కావడంతో ఫీజుల మోత మోగనుంది. ఇదే క్రమంలో వర్షాలు షురూ కావడంతో సీజనల్ వ్యాధుల భయం పట్టుకుంటుంది. మరోవైపు శుభకార్యాలు కూడా ఇదే నెలలో ఉండడంతో బడ్జెట్ భారంతో పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు తప్పవంటూ అప్పులు ఇచ్చే వారి వద్ద చేయి చావుతుండడంతో మరికొంత మంది బ్యాంకుల్లో పర్సనల్ లోన్లవైపు చూస్తున్నారు.

**ప్రారంభం కానున్న పాఠశాలలు..** జూన్ నెలలో ప్రధానంగా స్కూల్స్ ప్రారంభం కానుండడంతోనే మధ్యతరగతి కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు ఇక్కడి నుంచే మొదలవు తాయి. పిల్లల స్కూల్ ఫీజులు ఒక్కటే కాదు, కొత్త పుస్తకాలు, యూనిఫామ్స్, షూజ్, స్కూల్ బస్సులు లేదా ఆటో ఫీజులు ఇలా ప్రతి ఒక్కటి ఖర్చుతో కూడుకున్నవే. ఇదే సమయంలో సీజన్ కాబట్టి స్కూల్ మెటీరియల్స్ విక్రయించే దుకాణాల్లో ధరలను

మిగతా 2లో

# అవయవదానంతో పునర్జన్మ


## శరీర అవయవ దానం పై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ




హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : అవయవ దానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఆదివారం మదినగూడ లో గల మై హోమ్ జ్యూవెల్ అపార్ట్మెంట్ క్లబ్ హౌస్ లో అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం తెలంగాణ శరీర అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో 30 మంది గాంధీ మెడికల్ కాలేజీకి తమ టోటల్ బాడీస్ ని డొనేట్ చేసిన సందర్భంగా వారిని అభినందిస్తూ వారికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిలుగా హాజరై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ విశిష్ట అతిథిగా డాక్టర్ గూడూరు సీతామాలక్ష్మి , ఆత్మీయ అతిథులుగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డా. కాట్రగడ్డ భారతి , గురు ప్రకాష్ లు , అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ , సంఘ ఉపాధ్యక్షురాలు, చాపరాల ఇందిర , సహాయ కార్యదర్శులు రజని శ్రీనివాస్ లతో కలిసి అభినందన పత్రాలు డోనర్ కార్డు లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మరణం తర్వాత జీవించండి అన్న నినాదం సామాజిక సేవా జీవితంలో ఎన్నడూ వినలేదు. వట్టి స్లోగన్ ఉంటే సరిపోదు ఆ ఆశయాన్ని ఆచరణలో పెట్టడానికి ఒక సంస్థ కావాలి అందుకోసం సీతామహాలక్ష్మి వ్యవస్థాపక అధ్యక్షురాలుగా అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని, ఒకే సారి 30 మంది దాతలు దేహ దానానికి ముందుకు రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. అవగాహన పెంచుకుని వీటిని ప్రోత్సహించాలని మరొకరికి పునర్జన్మ నూతన జీవిత అవకాశాలు మెరుగు పరిచే విధంగా ,మానవతా స్ఫూర్తితో మనుషులంతా ముందుకు రావాలని అన్నారు.అవయవ దాతల గురించి అసెంబ్లీలో చర్చ జరిగి బిల్ పాస్ చేయడం జరిగింది జీవో రాలేదని ఆ జీవో రావడానికి తన వంతు సహాయం తప్పక చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రసాద్ ,మల్లేష్ గుప్తా, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం

## ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యతగా నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.పార్టీ విప్ కె.పి.వివేకానంద అన్నారు. ఆదివారం ప్రజలకు మరింత దగ్గరగా ఉండే లక్ష్యంతో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద తన నివాసంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రజలతో ప్రతి నిత్యం అందుబాటులో వుంటారు. ఈ సందర్భంగా వివిధ కాలనీలు, బస్తీల నుండి ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు ఎమ్మెల్యేకి వివరించారు. ప్రజలు సూచించిన సమస్యల్లో ప్రధానంగా రోడ్డు మరమ్మతులు, డ్రైనేజ్ సమస్యలు, పింఛన్ దరఖాస్తులు, ఆరోగ్య బీమా సేవలు మొదలైనవి ఉన్నాయి. ఎమ్మెల్యే వాటిని ఓర్పుతో విని సంబంధిత శాఖాధికారులకు వెంటనే సమాచారం ఇచ్చి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సూరారం డివిజన్ లక్ష్మి నగర్ లో డ్రైనేజీ, సీసీ రోడ్డు వసతులు కల్పించాలని కోరారు. అలాగ శ్రీ కృష్ణా నగర్ కాలనీవాసులు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు తనకు నేరుగా తెలియడం వల్ల వెంటనే స్పందించగలుగుతున్నానీ, తన ఇంటి తలుపులు ప్రజలకు ఎల్లప్పుడూ తెరిచి ఉంటాయని, సేవే నా లక్ష్యం అని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకి చెప్పడానికి అవకాశం లభించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారాల శేషు, మురళీ కృష్ణ, కృష్ణ, ధర్మ రాజు, గణేష్, రాంశివ, శ్రీ కృష్ణా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డి. శివా గుప్తా, ప్రధాన కార్యదర్శి జగదీప్ సింగ్, కోశాధికారి అభిలాష్, కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, శంకర్ గౌడ్, రమణ తదితరులు పాల్గొన్నా

# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు

మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామం ఆదివారం కళాకారులు చూడముచ్చటైన భరతనాట్య,కూచిపూడి నృత్య ప్రదర్శన లు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.కాలిఫోర్నియా నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి తాస్య ముద్దన తన ప్రదర్శనలో పుష్పాంజలి, గణేష్ వందన, రామ కౌత్వం, దేవర్ణమా, తిల్లాన అంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.




# సచివాలయనగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ కాలనీ నూతన కార్యవర్గం ఆదివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో పార్క్ అభివృద్ధి, వీధి దీపాలు, వాటర్ బోర్, కాలనీలో పాడై పోయిన రోడ్లను అదునీకరించాలని కార్పోరేటర్‌ని కోరుతు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీలో త్వరలోనే పర్యటించి సమస్యలు తెలుసుకుంటానని తొందరలోనే కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు సాంబశివరావు, సెక్రటరీ గుత్తా బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాల్‌రెడ్డి, ఆంజనేయులు, ట్రెజరర్ ఆలేటి రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, కల్చరల్ సెక్రటరీ శ్రీధర్‌కుమార్, ఎగ్జిక్యూటివ్‌మెంబర్స్ ముదిగొండ యాదయ్య, తడకమళ్ల రవికుమార్, నరసింహారెడ్డి, ఎన్ఎస్ఆర్ మూర్తి, జనార్ధన్‌రావు, హరిగోపాల్, విజయ్ ఫణి, సీతారామశాస్త్రి, సుధీర్‌కుమార్, గుంటి లక్ష్మిజ్యోతి ఉన్నారు.

# స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వనస్థలిపురం నూతన సిఐకి ఘన స్వాగతం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం సర్కిల్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన టి. మహేష్ గౌడ్ ను ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల సేవల కారణంగానే సమాజం ఇంకా మనుగడ సాధిస్తుందని, తమ శాఖకు ఎన్జీఓ లసహకారం కూడా చాలా అవసరం అన్నారు. స్వచ్ఛంద సంస్థలు చేపట్టే ప్రతి సామాజిక కార్యక్రమాలకు తన వంతు తోడ్పాటు ఉంటుంద న్నారు. కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం, సిఎస్‌సిఇపి, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ, లయన్స్ క్లబ్ వనస్థలిపురం, వనస్థలి పెయింటర్స్ యూనియన్ సంస్థల ప్రతినిధులు భావన శ్రీనివాస్, సన్ని హెరాక్లిస్, చేపూరి శంకర్, ఎస్‌జెఎస్ నందకిషోర్, మెండెం లక్ష్మణ్, గోపాల్ దాస్ రాము, శ్రీరంగనాద్, యాదా రామలింగేశ్వరరావు, మంగపతిరాఉ, దేవ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# సందేశాత్మకంగా లిటిల్ స్టెప్స్ బిగ్ డ్రీమ్స్ మారథాన్




అమీర్ పేట,మేజర్ న్యూస్: అహంప్రాణ ఫౌండేషనుతో కలిసి వీవైబ్ నిర్వహించిన లిటిల్ స్టెప్స్ బిగ్ డ్రీమ్స్ మారథాన్ సందేశాత్మకంగా సాగింది.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో 900ల మందికి పైగా చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ విషయమై నిర్వాహకులు రాగవీణ సజ్జా,ప్రవీణ్ కుమార్ తంగెళ్ళ మాట్లాడుతూ అందరికీ విద్య అనే లక్ష్యంతో మారథాన్ నిర్వహిస్తున్నామన్నారు.ముఖ్యంగా 5 నుంచి 12 సంవత్సరాల పిల్లలకు చదువును చేరువ చేసేందుకు సంకల్పించామన్నారు.కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న చిన్నారులు పాఠశాల బ్యాగును అందజేశామని వెల్లడించారు.మారథాన్ నిర్వహణకు సహకరించిన వేగా జువెలర్స్,సిడ్స్ ఫామ్ సంస్థలకు ధన్యవాదాలు తెలియజేశారు. లిటిల్ స్టెప్స్ బిగ్ డ్రీమ్స్ మారథాన్ కేవలం సరదాగా సాగిన ఈవెంట్ మాత్రమే కాదని, విద్య ప్రాముఖ్యతను,సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన అవసరాన్ని ప్రోత్సహించిన ఒక అర్థవంతమైన కార్యక్రమమని హాజరైన ఔత్సాహికులు తెలిపారు.

# అర్హులైన పేదలకు రెండు పడకల గదులు కేటాయిస్తాం

**భూగర్భ జలాలలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి**

**సీజనల్ వ్యాధుల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-....నూతన రేషన్ కార్డులకు సర్వే చేపట్టాం-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగరవాసుల తాగునీటి సమస్య పరిష్కారంకోసం కృష్ణ,గోదావరి నుంచి 15 టి.ఎం.సి.ల నీరు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జి.హెచ్.ఎం.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా అభివృద్ధికి చేపట్టవల్సిన చర్యలపై చర్చించారు. రాజీవ్ యువ వికాసం,ఇందిరమ్మ ఇండ్లు,సివిల్ సప్లయ్,వైద్య ఆరోగ్యం,ఎలక్ట్రిసిటీ,విద్య తదితర అంశాల చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి కేటగిరీలవారిగా రుణాలు అందిస్తామన్నారు. హైదరాబాద్ జిల్లాలో 41,726 మంది నిరుద్యోగ యువతకు రుణాలు అందించాలని లక్ష్యంకాగా,1,25,595 మంది నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో రాజీవ్ యువ శక్తి పథకానికి రూ.6,230.52 కోట్లు కేటాయించిందన్నారు. హైదరాబాద్ మహానగరంలోని అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు అవసరాలమేరకు మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సన్న బియ్యం పథ కం దేశానికి ఆధర్శంగా నిలుస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉగాది పండుగ రోజున సన్న బియ్యం పథకాన్నిప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మే మాసంనుంచి 653 రేషన్ షాపులద్వారా ప్రతి నెల 14,500 మెట్రిక్ టన్నుల బియ్యంను అందిస్తున్నామని,వర్షా కాలం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జూన్ నెలలో మూడు నెలలకుగాను 42,619 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కేటాయించడం జరిగిందన్నారు. రేషన్ కార్డుల సర్వే ప్రక్రియ చేపట్టామని,త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. నిరేపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి




నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని,జిల్లాలోని అన్ని నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున అందించనున్నట్లు ఆయన చెప్పారు. జూన్,12వ తేదివరకు స్కూల్ యూనిఫామ్‌లతోపాటు పాఠ్య పుస్తకాలు,టెస్ట్ బుక్స్ అందించడం జరుగుతుందని, వర్షపు నీటిద్వారా భూగర్భ జలాలు పెంచేదిశగా తగిన ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. వర్షాకాలం నేపథ్యంలో 150 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడమేగాక,నిరంతర పర్యవేక్షణ,పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు లేవనెత్తిన ఆనేక అంశాలపై అంశాలవారిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి త్వరలో పరిష్కరిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, శాసన మండలి సభ్యులు,శాసన సభ్యులు, జిహెచ్‌ఎంసి కమీషనర్ ఆర్.వి. కర్ణన్, జలమ ండలి కమీషనర్ ఆశోక్‌రెడ్డి,హైడ్రా కమీషనర్ రంగనాథ్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చుల నెల వచ్చేసింది..!

**మొదటి పేజి తరువాయి :**పెంచుతుండడంతో సగటు మనిషిని ఈ ఖర్చులు కుదిపేస్తాయి. **వర్షాలు షురూ.. సీజనల్ వ్యాధుల భయం..**

ప్రస్తుతం వర్షాలు ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు కూడా ఇప్పుడే మొదలవనున్నాయి. ఈ నెలలో కుటుంబ సభ్యులు ఒక్కరు సీజనల్ వ్యాధుల భారిన పడినా ఖర్చులు వచ్చిపడతాయనే భయం మధ్యతరగతి మనిషిని భయపెట్టిస్తోంది. ఇప్పుడు వస్తున్న కొత్త ట్రీట్మెంట్లతో తలలు పట్టుకోవాల్సి వస్తోంది. ముందుగా రోగం బయటపెట్టేందుకు టెస్టులు తప్పడం లేదు. టెస్టులకు జేబులు ఖాళీ చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. దీంతో ఆస్పత్రుల ఖర్చులు ఊహించుకుంటేనే ఆందోళన చెందాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.

**శుభకార్యాలకు ఖర్చులు తప్పడం లేదు..**

జూన్ నెల అంటేనే ఖర్చుల నెల అనేలా మధ్యతరగతి మనిషిని కుదిపేస్తుంది. ఇదే నెలలో ఏదైనా శుభకార్యాలు వచ్చాయంటే తలకు మించిన భారంగా మారుతుంది. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో శుభకార్యాల నిర్వహణ లోటు బడ్జెట్తో దిక్కుతోచని పరిస్థితి ఉంటుంది. అప్పుల కోసం ఎవరి వద్దనైనా చేయి చాపాల్సి వస్తుంది. ఓవైపు బడులు ప్రారంభం, సీజనల్ వ్యాధుల భయంతో పాటు నెలవారి ఈఎంఐ, ఇంట్లో ఖర్చులు ఇలా వివిధ ఖర్చులతో జూన్ నెల అంటేనే ఖర్చుల నెల అనే భయం పేద, మధ్య తరగత ప్రజల మనస్సుల్లో నిలిచిపోయింది.

## లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-ముఖ్య అతిథిగా విచ్చేసిన బాచుపల్లి సీఐ ఉపేందర్**



కొంపల్లి, మేజర్ న్యూస్: లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ సంయుక్తంగా ఉచిత మెగా కంటి పరీక్షల వైద్య శిబిరం ఆదివారం నిజాంపేట బండారి లేఔట్ లోని రాజధాని స్కూల్ నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎల్వి ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ వైద్యులచే అవసరమైన కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 200 మంది ప్రజలు పాల్గొని వైద్య కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాచుపల్లి సీఐ ఉపేందర్ హాజరై మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని ప్రతి ఒక్కరికి కళ్ళు చాలా ముఖ్యమైనవని, సున్నితమైనవని, ప్రతి ఒక్కరు తరచుగా తమ కళ్ళను వైద్యులచే పరీక్షించుకోవడం ద్వారా మన కంటికి వచ్చే సమస్యలను ఆదిలోనే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ రోజులలో మొబైల్ వాడకం పెరగడం ద్వారా కంటి చూపు సమస్యలు పెరుగుతున్నాయని, మొబైల్ వాడకం సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్ ను, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు దాసి నాగరాజును సీఐ అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేయాలని సూచించారు. బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పలు సూచనలు అందజేసిన బాచుపల్లి సీఐ ఉపేందర్ కి, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వైద్య బృఎందానికి, రాజధాని స్కూల్ యాజమాన్యానికి కృఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు దాసి నాగరాజు, ఎల్ ఎఫ్ జి కో ఫౌండర్ కోమల బిక్షపతి యాదవ్, ఎల్ ఎఫ్ జి, కె డబ్ల్యూ ఎస్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అహల్యాభాయి హోల్కర్ జయంతి వేడుకలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో భారతీయ చరిత్రలో అరుదైన ప్రజా నాయకురాలు లోక మాత అహల్యా భాయి హోల్కర్ 300 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ నుండి శ్రీనగర్ కాలనీ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకల్లో బిజెపి రాష్ట్ర సంఘటనా మంత్రి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని సామాజిక న్యాయం, ధార్మికత, ప్రజాహితం, మహిళా సాధికారతకు నిలువెత్తు మాదిరి అన్నారు. అహల్యాభాయి హోల్కర్ వంటి శక్తివంతమైన మహిళా నాయకురాలు మన చరిత్రలో అపురూపం ఆమె ప్రజల పట్ల చూపిన కరుణ, న్యాయబద్ధత ప్రతి కాలంలో ప్రాధాన్యత కలిగి ఉంటుందని జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్ చేనేత కళా ఎగ్జిబిషన్ ను సందర్శించి ఆయన ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్‌లు మొద్దు లచ్చిరెడ్డి, వంగ మదుసూదన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, చింతల అరుణ, నరసింహగుప్తా, వేడుకల కో కన్వీనర్ గీతారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు =జోర్రీగల శ్రీకాంత్, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ జాబ్ ఇప్పిస్తానంటూ మోసగించిన నిందితుడిని అరెస్టు చేసిన నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో కంటోన్మెంట్ బోర్డులో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ జాబ్ ఇప్పిస్తానంటూ అమాయకులనుంచి అందినంత డబ్బులు దండుకుని నిండా మోసగించిన ఓ నిందితుడిని కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,నార్త్‌జోన్ పోలీసులు పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....బోయిన్‌పల్లికి చెందిన కొల్లాపురం శ్రవణ్‌కుమార్ (36), కంటోన్మెంట్ బోర్డులో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పోస్టు ఇప్పిస్తానంటూ అమాయకులనుంచి అందినంత డబ్బులు దండుకుని,వారికి జాబ్ ఇప్పించలేదు. దీంతో బాధితులు నిందితుడిని జాబ్‌కోసం ఫోన్ కాల్ చేయగా, ఏమాత్రం సమాధానం ఇవ్వకపోవడం, బాధితులనే బెదిరింపులకు గురిచేయడంతో, తాము ఈ నిందితుడి చేతిలో నిండా మోసపోయామని గ్రహించి,చివరికి తమ పోలీసులను ఆశ్రయించడం జరిగిందని డి. సి.పి. తెలిపారు. కేసు నమోదు చేసుకున్న తమ పోలీసులు తప్పించుకుని తిరుగుతున్న నిందితుడికోసం గాలిస్తుండగా, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పోలీసులతోకల్సి తమ పోలీసులు చాకచక్యంగా వ్యవహారించి, నిందితుడిని పట్టుకుని,అతనివద్దనుంచి ఓ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇతనిమీద పలు పోలీస్ స్టేషన్లలో ఆరు క్రిమినల్ కేసులకూడ నమోదు అయినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి. రాఘవేందర్,తిరుమలగిరి ఇన్‌స్పెక్టర్ జి. నాగరాజు,నార్త్ జోన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్వాన్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకల కార్యక్రమం






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జూన్,21వ తేదిని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాన్ని పురస్కరించుకుని,కార్వాన్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.సి. నర్మద,డా. ఈ. లక్ష్మిదేవిల సంయుక్త ఆధ్వర్యంలో విబ్‌డ కమ్యూనిటీహాల్‌లో మే,24వ తేదినుంచి జూన్,21వ తేదివరకు యోగా తరగతులను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా యోగా తరగతులకు విచ్చేసిన స్థానికులకు ప్రత్యేకంగా యోగాసనాలవల్ల కలిగే లాభాలు,సంపూర్ణ ఆరోగ్యం చేకూర్చే విషయంపై ప్రత్యేకంగా అవగాహన కలిగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జూన్,3వ తేదిన ప్రత్యేకంగా యోగా వాక్‌నుకూడ పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నట్లు,యోగా తరగతులకు స్థానికులనుంచి విశేష స్పందన వస్తుందన్నారు. ఈ సందర్భంగా యోగా తరగతులను యోగా శిక్షకులు వీరన్న,దుర్గాలక్ష్మిలు ప్రత్యేకంగా యోగసనాలు,ప్రాణాయామం,ధ్యానం గురించి స్థానికులకు వివరించి,తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. ఉమాదేవి,మెడికల్ ఆఫీసర్ కార్వాన్ యు.హెచ్.పి. డా. శ్రీకాంత్,ఫార్మసిస్ట్ బి.వీణారాణి,సిబ్బంది జహుర్,మహేష్ ,ఆశా వర్కర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నార్కొటిక్ డ్రగ్‌ను సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకున్న నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మారెడ్‌పల్లి,గాంధీనగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అక్రమంగా గంజాయిని సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,నార్త్ జోన్ పోలీసులు ప్రత్యేకంగా స్థానిక పోలీసులతోకల్సి దాడులు నిర్వహించి,ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు 65వేల చొప్పున విలువైన గంజాయి,రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....రిసాలాబజార్‌కు చెందిన బంధల్ గణపతి లఖన్ (28),రాణిగంజ్‌కు చెందిన జేరిపోతుల తేజా (25)లుకల్సి విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి,సునాయాసంగా అధికంగా డబ్బులు సంపాదించేందుకు గంజాయిని అమ్మేందుకు తగిన ప్రణాళికను రచించారు. అందులో భాగంగా వీరిద్దరుకల్సి నాగాపూర్‌నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలుచేసి, నగరంలో తమకు తెలిసిన వారికి అధిక ధరకు గంజాయిని అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయంగా తగిన సమాచారం లభించడంతో, మారెడ్‌పల్లి,గాంధీనగర్ పోలీసులతోకల్సి తమ పోలీసులు దాడులు నిర్వహించి, ఇద్దరిని అదుపులోకి వారివద్దనుంచి 65వేల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు,మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు,వారికోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి. రాఘవేందర్, మారెడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ ఎన్. వేంకటేష్, గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్ ఎన్. బోస్ కిరణ్,ఎస్.ఐ.లు సి. రాఘవేంద్రరెడ్డి,శ్రీనివాసులు,నార్త్‌జోన్ టీమ్ పోలీసులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆదివారం తన పుట్టినరోజు కావడంతో హిమాయత్ నగర్ , బాలాజీ భవన్ లో నెలకొని ఉన్న స్వామి వారి ఆశీస్సులను పొంది, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఎమ్మెల్యే మిత్రులు, సహచరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా టాయ్ లెట్స్..



బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ లంబాడ బస్తీ భగత్ సింగ్ వెల్ఫేర్ సెంటర్ బస్తీ లో టాయ్ లెట్స్ యాడాదిగా నిరూపయోగంగా ఉన్నాయి.వాటిని బస్తీ వాసులకు ఉపయోగ పడేలా చేయాలని బస్తీ వాసులు కోరుతున్నారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# నాట్యం కోసం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ముద్రమంజీరం–2 నిర్వహిస్తున్నామని విజయ మాధవి సాంస్కృతిక అకాడమీ డైరెక్టర్ విజయ మాధవి, విధిసాయిజ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. జూన్22న రవీంద్రభారతిలో జరిగే ముద్రమంజీరం–2 నృత్యపండుగకు ఎంట్రీలను విద్యార్థులు ,నృత్యగురువులనుండి ఆహ్వానిస్తున్నామన్నారు. కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, ఆంధ్రనాట్యం, కథక్, సంప్రదాయ జానపదం, పాటలు, శాస్త్రీయ సంగీతం విభాగాల్లో ఈ ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. 74162 73368 నెంబర్‌కు సంప్రదించాలని విజయమాధవి,విధిసాయిజ తెలిపారు.

# ఫేక్ యూనివర్సిటీలపై చర్యలేవి?




ముషీరాబాద్, మేజర్ న్యూస్ :రాష్ట్రంలో అనుమతులు లేకుండా నడుస్తున్న బీటెక్ నకిలీ యూనివర్సిటీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో ప్రెస్‌మీట్‌నిర్వహించింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, అశోక్‌రెడ్డి, లెనిన్, నాగేందర్,శ్రీమాన్,స్టాలిన్‌లు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.

### బండ్లగూడ ఇన్‌ఛార్జీ డిప్యూటీ ఈ.వో. ఆదిత్యవర్ధన్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఈ.వో. బానోతు వేంకటేశ్వర్లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః బండ్లగూడ జోన్ ఇన్‌ఛార్జీ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ ఆదిత్యవర్ధన్ శనివారం పదవి విరమణ చేశారు. ఈమేరకు సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సన్మాన సభ కార్యక్రమంలో నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు పాల్గొని, ప్రత్యేకంగా ఆదిత్య వర్ధన్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జోన్ క్లర్క్ ఏజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలమైన భోజనం కౌంటర్...




సుందరయ్య విజ్ఞాన కేంద్రం పార్క్ వద్ద ఉన్న 5/– భోజనం కౌంటర్ శిథిలమై ఉంది.మెయిన్ డోర్ విరిగి పోయింది.పరిసరాలు కూడా అపరిశుభ్రంగా ఉన్నాయి.ఈ కౌంటర్ ను బస్ స్టాప్ వద్ద లేదా ఇటీవల కూల్చివేసిన షాప్స్ స్థలంలో పెట్టాలని స్థానికులు జీహెచ్ ఎమ్ సీ వారిని భోజనం నిర్వాహకులను కోరురున్నారు: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# అపార మేధాసంపన్నుడైన బసవేశ్వరుడు : ఎమ్మెల్యే వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ : కుల, వర్ణ, లింగ వివక్షను వ్యతిరేకించి సర్వమానవ సమానత్వాన్ని చాటిచెప్పిన మహాత్ముడు బసవేశ్వరుడని, బహుజన హితాయ, బహుజన సుఖాయ అనే సిద్ధాంతంతో సామాన్యుల హక్కుల కోసం శ్రమించిన గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడు అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 130 సుభాష్ నగర్ డివిజన్ ఫాక్స్ సాగర్ కట్ట దిగువన నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీశ్రీశ్రీ మహాత్మ బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ బహుజన హితాయ, బహుజన సుఖాయ అనే సిద్ధాంతంతో సామాన్యుల హక్కుల కోసం శ్రమించిన గొప్ప తత్వవేత్త శ్రీశ్రీశ్రీ మహాత్మ బసవేశ్వరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో–ఆపరేటివ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, దుర్గారావు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, బలరాం రెడ్డి, శ్రీనివాస్ రాజు, ఇస్మాయిల్, దుబాయ్ శ్రీను, ఆ సంఘం గౌరవాధ్యక్షులు శెట్టి ప్రకాష్, కోలుకుండ బస్వరాజ్, ఎస్. వీరశెట్టి, అధ్యక్షులు నాగరాజు గౌడ, కోశాధికారి అమరనాథ్, కార్యదర్శి రుద్ర కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. బసవ రాజు, సభ్యులు శరణ్, అవుటి రమేష్, సోమ శేఖర్ గౌడ్, ప్రభు లింగం, బస్వరాజు, శంకర్, ఎం.మల్లేశం, కుల భాందవులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం హుడా కాలనీ నూతన కమిటి ప్రమాణ స్వీకారం

### అభినందనలు తెలిపిన ప్రముఖులు, కాలనీల వాసులు

### కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం ముందుకు సాగుతామన్న అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్‌రాజ్, సతీష్‌కుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్:ఏకగ్రీవంగా ఎన్నికైన వనస్థలిపురం హుడా కాలనీ కమిటి, శ్రీ పోచమ్మ దేవాలయం నూతన కమిటి ప్రమణ స్వీకారోత్సవ కార్యక్రమం కాలనీలోని శ్రీ పోచమ్మ వారి దేవాలయంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాలనీ ఎన్నికల అధికారులు బాల్‌రెడ్డి, సత్తయ్యలు కాలనీ నూతన అధ్యక్షులు ఆనంద్‌రాజ్, ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్‌లతో పాటు శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం కమిటి అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, కార్యదర్శి సత్యనారాయణలతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి పలువురు ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు హాజరై నూతన కమిటి సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఆనంద్‌రాజ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమను మరోసారి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులుగా ఎన్నుకున్నందుకు కాలనీవాసుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా కాలనీ అభివృద్ధికి అన్ని విధాల ముందుకు సాగుతామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కాలనీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు లగ్గోని శ్రీధర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు వేములయ్యగౌడ్, వరుణ్ డెవలపర్స్ ఎండి రమేష్ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ వనస్థలిపురం



డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు జి. లతాఆనంద్‌రాజ్, పోచమ్మ తల్లి దేవాలయం మాజీ అధ్యక్షులు రాములు, కాలనీ మాజీ అధ్యక్షులు భాస్కర్‌రాజ్, కాలనీల వాసులు పాల్గొని నూతన కమిటిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# టెన్త్ విద్యార్థిని అమూల్యను సన్మానించిన కొలుకుల జైహింద్



కొంపల్లి, మేజర్ న్యూస్: పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అమూల్యను ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుకుల జైహింద్ ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో నిలవాలని జైహింద్ సూచించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో శక్తి జ్యువలర్స్ సహకారంతో కుత్బుల్లాపూర్ మండలంలో రెండో అత్యధిక మార్కులు సాధించిన శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థిని ఏం. అమూల్యను వెండి పథకంతో శ్రీ శక్తి జ్యువలర్స్ వీరేందర్ సింగ్ దంపతులు, యువ నాయకులు కొలుకుల జై హింద్, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ తూటే విజయ్ కుమార్, సామాజిక వేత్త మధుబాబు చికిలే, పాఠశాల కరెస్పాండంట్ బిర్రు ఆంజనేయులు, విగ్నేష్ విద్యార్థిని ఇంటికి వెళ్లి తల్లి తండ్రుల సమక్షంలో సత్కరించారు.


# దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను అమలు చేయాలి



### సీపీ సివి ఆనంద్‌కు వినతిపత్రం అందజేసిన, అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు,

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): దివ్యాంగుల హక్కుల చట్టం 2016 సమర్థవంతం గా అమలు చేయాలని హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ సివి ఆనంద్ కు అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు బ్రూఎందం వినతిపత్రం అందజ ేశారు. వికలాంగుల హక్కుల చట్టం అన్ని పోలీస్ స్టేషన్ లో అమలయ్యే విధంగా చూడాలని, అందులో 92 సెక్షన పై పోలీసులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సీపీ ని కొల్లి నాగేశ్వరరావు కోరారు. వికలాంగుల పై దాడులు దౌర్జన్యం ఆస్తులపై దాడులు వికలాంగుల హక్కుల కు భంగం కలిగిస్తే కేసులు నమోదు చేసి తక్షణమే విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ లో విల్ చైర్ లను ఏర్పాటు చేసి, ర్యాంపు లు నిర్మించాలని దానివల్ల ఫిర్యాదు చేయడానికి వచ్చిన వికలాంగులకు అణువుగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల నాయకులు జంగిలి శ్రీనివాస్ ,లక్ష్మణ్ యాదవ్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం చండూరు మండలాధ్యక్షుడు కోరుమిల్లి ఓంకారం, మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్, తస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు, కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం, లింగయ్య, ఆంజనేయులు, వెంకన్న, సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు మహాసభ కార్యవర్గ సభ్యునిగా చేపూరి వెంకటేశ్వరరావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయిన చేపూరి వెంకటేశ్వర రావుకు నియామకపత్రాన్ని అందజేసిన అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రావు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుడు టి యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనగా విష్ణు వర్ధన్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఆదివారం నిర్వహించే పూలమాల కార్యక్రమంలో మన్మథల్ హయత్ నగర్ బస్తీ కమిటీ సభ్యులు గోడ యాదయ్య, విగ్రహ దాత బోడ నరసింహ, ఈశ్వర్, గంగాని కిషన్, నంద నాయక్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణకు అభినందనలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మందకృాఎష్ణ మాదిగ కు పలువురు జర్నలిస్టు లు అభినందనలు తెలిపారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా ఇటీవల పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పోరాట యోధుడు మంద కృాఎష్ణ మాదిగను ఆదివారం ఉదయం తన నివాసంలో సత్కరిస్తున్న సీనియర్ జర్నలిస్టులు , తెలంగాణ బీసీ జర్నలిస్ట్ ఫోరమ్ గౌరవ సలహాదారులు కడెంపల్లి వేణుగోపాల్ గౌడ్, అంబటి సురేంద్ర రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌర శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు చర్యలు

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుం టానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం గోపాల్ నగర్ కాలనీ వాసులు ఎమ్మెల్యేను తన క్యాంపు కార్యాలయంలో కలిసి తమ కాలనీలో డ్రైనే జీ, రోడ్లు, మంచినీటి సరఫరా తదితర మౌలి క వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే, సానుకూలంగా స్పందించి సంబం ధిత శాఖల అధికారులతో మాట్లాడి గోపాల్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని గోపాల్ నగర్ కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయా దవ్, గోపాల్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షు డు కృష్ణకుమార్, కార్యదర్శి నగేష్, సలహాదా రులు డీఎస్ ఎన్ రాజు, వరసిద్ధి వినాయక ఆలయ చైర్మన్ ఉమామహేశ్వర్, కార్యదర్శి మధుసూదన్, కృష్ణమూర్తి, వినోద్, నాగేశ్వర రావు, రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కోసం తపించిన మాధవి..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నిరంతరం సేవే పరమావధిగా భావించి.. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా సమాజంలో తలెత్తుకొని తమ కాళ్ళపై తాము నిలబడాలనే దృఢ సంకల్పంతో.. నిస్వార్థంగా,తన శక్తిని ఆయుధంగా నమ్ముకుని చదువుల తల్లి.. సావిత్రిబాయి పూలే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్అనే సంస్థను స్థాపించి గత 20 సంవత్సరాలుగా.. ఎంతో మంది మహిళలకు ఉచిత శిక్షణ అందించి ప్రభుత్వం ద్వారా వారికి ఉచిత మెటీరియల్స్ అందజేయడమే కాక.. మరోపక్క తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ టెక్కీ చైర్మన్ గా.. వృత్తి నైపుణ్య శిక్షణలో ప్రావీణ్యం పొందిన మహిళలందరికీ ఎన్జోసార్లు ప్రభుత్వ ఆధ్వర్యంలో స్టాల్స్ నిర్వహించి,వారిని మరింత ముందుకు నడిపించేందుకు.. శక్తి వంచన లేకుండా పరితపిస్తూ.. ఓ తల్లిగా.. ఓ అక్కగా.. ఓ మానవతామూర్తిగా.. సేవలందిస్తున్న బెల్లం మాధవిలి గారు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనసారా కోరుకుంటూ..సంస్థ సభ్యులు పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాధవి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.

# విజ్ఞాన్ యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి

- యాజమాన్యాం నిర్లక్ష్యానికి బీటెక్ విద్యార్థి బలి
- యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్న పోలీసు యంత్రాంగం
- అక్రమంగా క్వారీల సమీపంలో కళాశాల ఏర్పాటు
- ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- చైర్మన్ లావు రత్తయ్య, సీఈఓ బోయపాటి శ్రావణ్ కుమార్లను శిక్షించాలి
- జాతీయ మాల మహానాడు నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విజ్ఞాన్ యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న బొడ్డు శ్యామ్ చరణ్(19) మరణానికి కారణమైన చైర్మన్ లావు రత్తయ్య, సీఈవో బోయపాటి శ్రావణ్ కుమార్ లపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని జాతీయ మాల మహానాడు నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బాధిత తల్లిదండ్రులు, సంఘం నేతలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడారు. భూదాన్ పోచంపల్లి మండలం, దేశ్ ముఖ్ గ్రామంలో ఉన్న విజ్ఞాన్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి గత నెల 2న అకస్మాత్తుగా మరణించాడని తెలిపారు. ఉదయం యూనివర్సిటీకి వెళ్లిన విద్యార్థి మధ్యాహ్నం 12 గంటల సమయంలో విద్యాసంస్థ పక్కన ఉన్న క్వారీలో పడి చనిపోయాడని సాయంత్రం 6 గంటల సమయంలో యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించిందని చెప్పారు. ఈ ఘటనపై యూనివర్సిటీలో ఉన్న విద్యార్థి క్వారీలో పడి ఎలా చని పోయా డని ప్రశ్ని స్తున్న తల్లిదం డ్రులను యాజ మాన్యం తప్పిం చుకు తిరుగు తున్నారని అన్నారు. ఈ విషయమై స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులకు న్యాయం జరగకపోగా, అధికారులు యాజ మాన్యానికి వత్తాసు పలు కుతున్నట్లు ఆవేదన చెందారు. విద్యార్థి చనిపోయిన రోజున తల్లిదండ్రులకు అండగా నిలుస్తామని



తెలిపిన యాజమాన్యం, నేడు వారి పైన దౌర్జన్యాలకు దిగటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అన్నారు. కనుక విద్యార్థి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రిని కలుస్తామని అన్నారు. ఈ ఘటనపై ఎమ్మెల్సీ మరియు సంఘం జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్ ను కలిసి యాజమాన్యపు నిర్లక్ష్యాన్ని వివరించామన్నారు. త్వరలో పోలీస్ అధికారుల నిర్లక్ష్యంపై కమీషనర్ కు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. బాధిత తల్లిదండ్రులకు న్యాయం జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా పోరాటం చేస్తామని వివరించారు. యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ కమిషన్, మాన హక్కుల కమిషన్ లో సైతం ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అల్లిబిల్లి మహేందర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పరశురాం, మహిళా ఉపాధ్యక్షురాలు చింతల మహేశ్వరి, ఇందిరా ప్రియదర్శిని, బొడ్డు బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల అంతమే ఆపరేషన్ సింధూర్ లక్ష్యం...

### బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు






కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆపరేషన్ సింధూర్ విజయం... త్రివిధ దళాలకు వందనం అంటు స్వామి వివేకనంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఆల్విన్ కాలనీ డివిజన్ సాయినగర్ లో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు లంగటి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కుమార్ యాదవ్ , శ్రీనాథ్ ల అధ్యక్షతన జరిగింది. ఈ తిరంగా ర్యాలీకి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువమోర్చా ప్రబారి డా. కాసం వెంకటేశ్వర్లు యాదవ్ విచ్చేసి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయం, చరిత్రలో మర్చిపోలేనటువంటి దినమని పాకిస్తాన్ భారత్ పై ఎన్ని కుట్రలు చేసినా భారత్ ఎదుర్కొనే శక్తి పాకిస్తాన్ కు లేదన్నారు, ఉగ్రవాదుల స్థావరాలపైనే టార్గెట్ చేసి ఉగ్రవాదుల స్థావరాలను ఎయిర్ బేస్లను కూల్చి ఉగ్రవాదుల గుండెల్లో వణుకు పుట్టేలా మన సైనికులు పని చేశారు అన్నారు. పాకిస్తాన్ పౌరుల మీద కాకుండా కేవలం ఉగ్రవాదుల స్థావరాల మీదనే దాడులు చేసి ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలిస్తామని సంకేతం అందించిన గొప్ప దేశం మనది గొప్ప నరేంద్ర మోడీ అని సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన స్పెక్టర్ నర్సింహ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, డాక్టర్ కొరడాల నరేష్, నాయకులు రామరాజు, దుర్గ ప్రసాద్, ఎత్తరి రమేష్ వివిధ కాలనీల కమిటీ సభ్యులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా గోషామహల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ. బి. శ్రీనివాస్‌రెడ్డి పదవి విరమణ వీడ్కోలు వేడుకలు....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ (షాహినాయత్‌గంజ్)పోలీస్ స్టేషన్‌లో ఎ.ఎస్.ఐ.గా విధులు నిర్వహిస్తున్న బి. శ్రీనివాస్‌రెడ్డి శనివారం రిటైర్ అయ్యారు. ఈ మేరకు శనివారం రాత్రి గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వీడ్కోలు వేడుకలకు ముఖ్య అతిథిగా సి.సి.ఎస్. విభాగం ఏ.సి.పి. కె.ఎం.కిరణ్‌కుమార్,గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. ఎస్. సుదర్శన్,గోషామహల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాస్,డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేకంగా ఏ.ఎస్.ఐ. శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఏ.ఎస్.ఐ. శ్రీనివాస్‌రెడ్డితో తనకు చాలా ఏళ్ళనుంచి అనుబంధం ఉందని, ఆయన విధి నిర్వహణలో ఎంతో చురుకైనా పాత్రను నిర్వహించి, పోలీసు అధికారుల మన్ననలు అందుకున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.లు లక్ష్మయ్య,రాజేశ్వర్‌రెడ్డి,నాగాలక్ష్మి, డి.ఎస్.ఐ. భరత్‌రెడ్డి,జనార్ధన్ నాయుడు, జగదీశ్వర్, ఎ.ఎస్.ఐ.లు, హెచ్.సి.లు,పి.సి.లు తదితరులు పాల్గొని పదవి విరమణ పొందిన శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛంఅందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం బి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నగర పోలీస్ ఉన్నతాధికారుల,పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్ల,ఎస్.ఐ.ల సహకారంతోపాటు స్థానిక ప్రజల సహకారంతో,తాను పోలీస్ శాఖలో ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వహించానని,విధి నిర్వహణలోనున్నప్పుడు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తనకు గోషామహల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమంను ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గోషామహల్ పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ. బి. శ్రీనివాస్‌రెడ్డి వ్యక్తిగత జీవిత చరిత్ర పదవి విరమణ పొందిన గోషామహల్ పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ. బి. శ్రీనివాస్‌రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా హోలగుండ మండలం,హెబ్బటం గ్రామానికి చెందిన బి. అన్నాజీరెడ్డి, బి. కామాక్షమ్మ దంపతులకు పుట్టిన బి. శ్రీనివాస్‌రెడ్డి 1964 సంవత్సరంలో జన్మించారు. బి.శ్రీనివాస్‌రెడ్డి 1989 బ్యాచ్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో రంగప్రవేశం చేశారు.బి. శ్రీనివాస్‌రెడ్డి,పోలీస్ కానిస్టేబుల్‌నుంచి అంచెలంచేలుగా ఎ.ఎస్.ఐ. స్థాయికి ఏదిగి,గోషామహల్ పోలీస్ స్టేషన్‌నుంచి రిటైర్ అయ్యారు. బి.శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్ పోలీస్ కమీషరేట్ విభాగంకు చెందినారు. ఆయన కుల్సుంపురా,ఎస్.ఆర్.నగర్,ఫలక్‌నుమా,ఆసిఫ్‌నగర్,చిక్కడపల్లి,సి.సి.ఎస్.,షీ టీమ్స్,విభాగంలో పనిచేస్తూ, చివరగా ఎ.ఎస్.ఐ.గా గోషామహల్ (షాహినాయత్‌గంజ్)పోలీస్ స్టేషన్‌కువచ్చి విధులు నిర్వహిస్తూ,ఇక్కడే రిటైర్ అయ్యారు.



## ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ..

# ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల కల్పనకు కృషి



## ఎమ్మెల్యే వివేకానంద

కొంపల్లి మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యలను దశలవారీగా శాశ్వతంగా పరిష్కరిస్తూ, ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులను కల్పిస్తూ ప్రణీత్ ఫ్లోరాను అన్ని విధాలుగా అభివృఎద్ధి చేస్తామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని ప్రణీత్ ఫ్లోరా లో బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవా ులు చుట్టూ అటవీ ప్రాంతం ఉండడంతో మురుగునీరు, వ్యర్థ పదార్థాలు బయటకు పోలేని పరిస్థితి ఉందని అధికారులతో మాట్లాడి ఎస్టిపి సదుపాయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృాఎష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా బహదూర్ పల్లి నుంచి బాచుపల్లి వెళ్లే మార్గంలో రోడ్డంతా పంపులు తిరిగి ఉండడం, వీధిలైట్లు లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో రావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రణీత్ ఫ్లోరాకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని త్వరలోనే మంజీరా నీటి సరఫరా కనిపిస్తామని అన్నారు. అదే విధంగా ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం చంద్ర మోహన్, ఏఈ సురేందర్ నాయక్, ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు రవికుమార్ రెడ్డి, వెంకటరమేష్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రవితేజ, మహేందర్ రెడ్డి, హనుమ సతీష్, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృాఎష్ణ, జక్కుల కృాఎష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మధు మేకల, ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్‌కు మొట్టమొదటి ప్రపంచ రాయబారిగా ఘన గౌరవం గెలుచుకున్న సుధా రెడ్డి


హైదరాబాద్: మేజర్ న్యూస్: హైదరాబాద్కు మరోసారి చరిత్ర సృాఎష్టించిన బిలియనీర్ వారసురాలు మరియు ప్రపంచ మానవతావాది సుధా రెడ్డి 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ ముగింపును తన రాజ ఉనికితో ప్రకాశవంతం చేశారు, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్కు మొట్టమొదటి గ్లోబల్ అంబాసిడర్గా అధికారికంగా నియమితులయ్యారు. ఈ నియామకం ప్రఖ్యాత పోటీకి కొత్త శకానికి నాంది పలికింది మరియు దాతృాఎత్వం మరియు ప్రపంచ అభివృాఎద్ధి పట్ల రెడ్డి అచంచలమైన అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమంలో సుధా రెడ్డి అధునాతనమైన అందాన్ని సంతరించుకుని, కళాత్మకత మరియు చేతిపనులకు నిజమైన నిదర్శనంగా కస్టమ్ తరుణ్ తహిలియాని చీరలో అందరి దృాఎష్టిని ఆకర్షించింది. ఆమె చీరలో విలియం మోరిస్ ప్రేరేపిత నమూనాలో జాడే, మొఘల్ మామిడి మరియు పగడపు సూక్ష్మ షేడ్స్లో వువ్వులు మరియు తీగలతో అల్లిన అసలైన జరీలో సున్నితమైన బ్లష్ కాంజీవరం బేస్ ఉంది, ఇది తాజా, వేసవి ప్రభావాన్ని సృాఎష్టించింది. ఈ డిజైన్ చీర మరియు గౌను మధ్య రేఖలను తెలివిగా అస్పష్టం




చేసింది, రఫియా, రేషమ్, స్ఫటికాలు మరియు ఫ్రెంచ్ నాట్లతో అలంకరించబడిన అదనవు-పొడవాటి, వెనుకంజలో ఉన్న పల్లు మరియు లేస్ రెక్కలను కలిగి ఉంది, ఇది శృాఎంగారభరితమైన మరియు ఇంద్రియాలకు సంబంధించిన అంశాల శ్రేణిలో క్యాస్కేడింగ్ చేయబడింది. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ యొక్క ఛారిటబుల్ విభాగం అయిన బ్యూటీ విత్ ఎ పర్పస్ కోసం గ్లోబల్ అంబాసిడర్గా తన కొత్త పాత్రలో, రెడ్డి ప్రపంచవ్యాప్త కార్యకలాపాలను విజయవంతం చేస్తుంది, కీలకమైన మానవతా ప్రయత్నాలను ప్రోత్సహిస్తుంది మరియు ప్రపంచవ్యాప్తంగా స్ఫూర్తిదాయకమైన కథలను పంచుకుంటుంది. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ చైర్పర్సన్ మరియు వ్యవస్థాపకురాలు జూలియా మోర్లీ, సుధా రెడ్డికి అవార్డును అందజేసింది, ఆమె మద్దతుకు హృాఎదయపూర్వక కృాఎతజ్ఞతలు తెలియజేస్తూ మరియు ఆమె ముఖ్యమైన కొత్త పాత్రకు ఆమెను అభినందిస్తోంది. గుర్తింపు తర్వాత, రెడ్డి మిస్ ఇండోనేషియాకు బ్యూటీ విత్ ఎ పర్పస్ అవార్డును అందజేశారు. మెట్ గాలా, పారిస్ ఒలింపిక్స్ మరియు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ వంటి ఉన్నత స్థాయి కార్యక్రమాలలో ఆమె కనిపించడం ద్వారా కూడా రెడ్డి ప్రసిద్ధి చెందింది, ఈ వేదికలను తన దాతృాఎత్వ ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగిస్తుంది.

## జగదీశ్వర్ గౌడ్,పూజిత గౌడ్ ల ఆధ్వర్యంలో......

# అంగరంగ వైభవంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : నల్లగండ్లలోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ ధర్మకర్త,మాదాపూర్,హఫీజ్ పేట్ డివిజన్ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్,పూజిత గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు.ఈ మేరకు ఒగ్గు కథ రూపంలో కళ్యా ణం విశిష్టత తెలుజేసారు. పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు బోనాలు సమర్పించారు.ఈ కళ్యాణ మహోత్సవం లో టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ ముఖ్య సలహా దారులు మహ్మద్ షబ్బీర్ అలీ,పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి ,ఎమ్మెల్సీ ఎం ఎస్ ప్రభాకర్ , కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్,బొంతు శ్రీదేవి, వుప్పు నగేష్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు కాల్వ సుజాత, జేరిపేటి జైపాల్ , మెట్టు సాయి కుమార్ , టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ , ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గారు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు , నాయకులు తదితరులు పాల్గొని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు.






# రత్నాకరశర్మకు నృత్యనీరాజనం



ముషీరాబాద్,మేజర్న్యూస్ః సచ్చిదానంద కళాపీఠం అధ్యక్షులు, జర్నలిస్టు ఎం.రత్నా కర శర్మ ప్రథమ వర్ధంతిని నేడు ఆదివారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సిటీ కల్చరల్సెంటర్లో నిర్వహించారు. తనకు 15యేళ్ళు రత్నాకర శర్మతో సాన్నిహిత్యం ఉందని డా.ఎంకే రాము పేర్కొన్నారు. రత్నాకరశర్మ పేరున సాంస్కృతిక కార్యక్రమాలు ఆగవద్దని, రత్నాకర శర్మ సేవలను కలకాలం నిలిచి ఉండేలా చూడాలని కోరారు. మంచి పనులు చేసేందుకు , వంచకులను మార్చేందుకు మాటలు కావాలని, వెలుగు నొసగు చిన్నదివ్వె లా వెలుగు నింపాలని,పరులకోసం జీవించాలని డా.ఎంకేరాము పేర్కొన్నారు.జర్నలిస్టుగా , ఆధ్యాత్మిక సేవకునిగా, సాంస్కృతిక వారధిగా రత్నాకరశర్మ చేసిన సేవలు గొప్పవని ఆయనకు ఘననివాళులు అర్పించారు డా.ఎంకే రాము. ఆండాళ్కూచిపూడి నాట్యాలయ(డైరెక్టర్ కందాళ హరిణి) ఈ వేడుకలను పద్మవెంకట్ నేతృత్వంలో నిర్వహించారు..బాల సచ్చిదానంద చిన్నారులచే రత్నాకరశర్మకు నృత్యనీరాజనం నిర్వహిస్తున్నారు.డా.ఎంకేరాము, వేణు.పి, నేరెళ్ళ మాల్యాద్రి,అంజనీకుమారి, శంభుని మయూరి(సుస్వర),)-అతిథులుగా పాల్గొన్నారు. ఈమేరకు పద్మావెంకట్, కందాళ హరిణి ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులకు ఘనసత్కారం చేసారు. బాలలు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి..

## మాతాపితరులుగా సృష్టిని సదా రక్షించేవారు శివపార్వతులు

### కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శంకరుడు జగత్తుకు తండ్రి. శాంకరి జగజ్జనని. మాతాపితరులుగా సృాఎష్టిని సదా రక్షించే శివపార్వతులని, అన్యోన్య దాంపత్యానికి ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరులని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నల్లగండ్ల శ్రీశ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీశ్రీ భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామివారికి ప్రత్యేక వూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాస్ గౌడ్, శివ కుమార్ గౌడ్, వేణు, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడువుతున్న 305 మందిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్లో మద్యం తాగి వాహనం నడువుతున్న 305 మందిని పట్టుకున్నారు. శనివారం రాత్ర వివిధ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 305 మంది పట్టుబడ్డారు . సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్, గచ్చిబౌలి, అల్వాల్, రాజేంద్రనగర్, శంషాబాద్, శంకర్పల్లి, మియాపూర్,జీడిమెట్ల ,షాద్ నగర్, నార్సింగి, మేడ్చల్, రామచంద్రపురం, తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ విభాగం తనిఖీలు చేపట్టింది. 242 ద్విచక్ర వాహనాలు, 16 త్రిచక్ర వాహనాలు, 47 నాలుగు చక్రాల వాహనాలు రెండు ట్రక్కులను పోలీసులు అదువులోకి తీసుకున్నారు.ఈ మేరకు మద్యం సేవించి వాహనం నడువుతున్న వారిపై కేసులు నమోదు చేశారు.మొత్తం మంది వ్యక్తుల రక్తంలో 35 /100 200 /100 , 22 మంది వ్యక్తుల రక్తంలో ఆల్కహాల్ గాఢత 201 /100 నుంచి 300 /100 వరకు ఉందని,11 మంది 500 /100 కంటే ఎక్కువ పట్టుబడిన వారందరినీ కోర్టు ముందు హాజరుపరుస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## వసంతరావు పాటిల్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖలో మూడున్నర దశాబ్దాలపాటు ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించి,విశేషమైన సేవలు అందించిన డి. వసంత్‌రావు పాటిల్,ప్రభుత్వ రంగంలో 36 సంవత్సరాలుగా ప్రభుత్వ రంగంలో ఆనేక బాధ్యతలు నిర్వహించి,విశేష సేవలు అందించి,పదవి విరమణ పొందిన డి. వసంత్‌రావుకు తమ సంఘం తరపున ప్రత్యేకంగా శుభాభివందనలు తెలియజేస్తున్నట్లు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. కోఠిలోని ఐ.ఎం.ఏ.హాల్‌లో ఏర్పాటు చేసిన డి. వసంత్‌రావు పాటిల్ ఉద్యోగ విరమణ సన్మాన సభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి.వసంత్‌రావు పాటిల్ విధి నిర్వహణలో ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి, తన పదవికి ఎంతో వన్నె తేవడమేగాక, వైద్య,ఆరోగ్య శాఖ ప్రతిష్టకు ఎంతో పాటుపడ్డారన్నారు. 36 సంవత్సరాలపాటు ఈ శాఖలో అంచెలంచెలుగా పలు స్థాయి హోదాల్లో విధులు నిర్వహించి, తన పదవికే ఎంతో వన్నెను తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసులు ప్రత్యేకంగా పదవి విరమణ చేసిన డి. వసంత్‌రావు పాటిల్‌ను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఓ. మెడికల్ అండ్ హెల్త్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి సునీల్‌రాజ్,తెలంగాణ హెల్త్ ఏడ్యుకేషన అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు ప్రసాద్,ప్రధాన కార్యదర్శి కిరణ్‌రెడ్డి, కోశాధికారి జి. వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొని, పదవి విరమణ చేసిన డి. వసంత్‌రావు పాటిల్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు.

## 'సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో చిన్నారులకు భోజన సదుపాయం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ నేతృత్వంలో చిన్నారులకు ఒక పూట భోజనం అందజేశారు. ఈ సందర్భంగా సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు మాట్లాడుతూ... తాము నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేసిన దాతలు ఎర్ర ప్రభాకర పార్థసారథి, ఎర్ర వసుంధర అని చెప్పారు. ఆ దంపతుల 50వ వివాహ వార్షి కోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం సికింద్రాబా ద్ బైబిల్ హౌస్ సమీపంలోని ఆశ్రిత హోంలో 40 మంది చిన్నా రులకు భోజనం అందజేశామని ఆయన తెలిపారు. పిల్ల లలో చదువుపై ఆసక్తిని పెంచడానికి పుస్తకాలను కూడా అందజే సినట్లు కామేశ్వరరావు చెప్పారు. ఇక ముమ్మందు కూడా 'సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో చేయబోయే ఇటు వంటి సామాజిక సేవా కార్యక్రమాలకు దాతలు మానవత్వంతో స్పందించి తమ సంస్థకు ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమ నిర్వహణలో సురభి వారధి ఫౌండేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## డాక్టర్ శోభన దేశ్పాండేకు లైఫ్ టైం అచ్యుమెంట్ అవార్డు ప్రదానం

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్: ప్రతి ఉద్యోగికి తాను అందించిన సేవలతోనే గుర్తింపు వస్తుందని తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ సెక్రెటరీ జనరల్ మరియు విద్యావేత్త చెక్కుల విజ్ఞత అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లోని సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ప్రముఖ విద్యావేత్త డాక్టర్ శోభన దేశ్పాండే పదవీ విరమణ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. గత 37 సంవత్సరాలుగా వనిత మాహా విద్యాలయాల కళాశాలలో విద్యార్థుల ప్రగతికి, సంక్షేమానికి విద్యాపరంగా అపారమైన సేవలందించిన డాక్టర్ శోభనను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.బెస్ట్ టీచర్ గా 25 లో, మహాత్మా గాంధీ శాంతి పురస్కారం 20018లో, 2025లో సావిత్రిబాయి జ్యోతిరావు పూలే అవార్డు, జాతీయ అంతర్జాతీయ, సదస్సులలో విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎన్నో సదస్సులు నిర్వహించి రాష్ట్ర, జాతీయస్థాయిలో ఎంతోమంది ఉన్నతాధికారులచే ప్రశంసలు అందుకున్నారని అన్నారు. వనిత మహా విద్యాలయ కార్యదర్శి ఈ.రాజేందర్ మాట్లాడుతూ.. పదవీ విరమణ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం అలాంటిది అని తెలిపారు. డాక్టర్ శోభన విద్యార్థులతో, సహ ఉద్యోగులతో సత్సంబంధాలను నెరపుతూ బాధ్యతాయుధంగా విధులను నిర్వహించి అందరి మన్నలను పొందారని ప్రొఫెసర్ సారా నాహిద్,డాక్టర్ కే రాధికా రెడ్డి తదితరులు అన్నారు. ఈ సందర్భంగా అమెరికా దేశ పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ పంపిన ఒక సందేశంలో డాక్టర్




శోభన ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించి కళాశాలకు మంచి పేరు తెచ్చారని ప్రశంసించారు.తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందుతున్న డాక్టర్ డి. శోభనకు లైఫ్ టైం అచ్యుమెంట్ అవార్డు 20 25 ను శాలువా జ్ఞాపిక పూలమాలతో జక్కుల విజ్ఞత, రవీందర్, డాక్టర్ రాధిక, ప్రొఫెసర్ సారా నాహిద్ లు ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ సొసైటీ మేనేజ్మెంట్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ శోభనను శాలువా పూలమాలలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఎన్టీఆర్ జాతీయ అవార్డు బాలకృష్ణ ప్రకటనపై హర్షం





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న డా. నంద మూరి తారక రామా రావు నెల కొల్పబడిన ప్రతి ష్టాత్మి కమైన ఎన్టీఆర్ జాతీయ అవార్డు ని ఎన్టీఆర్ తనయుడు నందమూరి బాలకృష్ణ కి ప్రకటించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని బాలకృష్ణ పర్సనల్ కాస్ట్యూమర్, గత 20 ఏళ్లలో విభిన్న చిత్రాలలో పనిచేసిన సీనియర్ కాస్ట్యూమర్ అవ్వారు మోహనరావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం జూబ్లీహిల్స్ లో మాట్లాడుతూ బాలకృష్ణ తో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాను కాస్ట్యూమర్ గా నిలదొక్కుకోడానికి ఎన్నో ఓడిదడుకులు ఎదుర్కున్నప్పట్టికి బాలకృష్ణ పర్సనల్ కాస్ట్యూమర్ అయినప్పటినుంచి మంచి స్థిరత్వాన్ని పొంది నిలదొక్కుకున్నానని మోహనరావు అన్నారు. ముఖ్యంగా శ్రీరామరాజ్యం, కథానాయకుడు వంటి చిత్రాలు చేసినప్పుడు శ్రీరాముడు, భీష్ముడు వంటి గెటపులకు పనిచేసినప్పుడు బాలకృష్ణ తనను మెచ్చుకున్న తీరు ఎన్నటికీ మర్చిపోలేనని పేర్కొన్నారు. బాలయ్య బాబు మరిన్ని చిత్రాల్లో విజయకేతనం ఎగరేస్తారని ఆయనకు సాటి ఆయనేనని తన తండ్రి మీద నెలకొల్పిన ఎన్టీఆర్ జాతీయ అవార్డు ఆయనకు రావడం ప్రపంచ సిని చరిత్రలోలో నభూతోనభవిష్యత్ అన్నట్టు వుందన్నారు.

## మహాలక్ష్మి వైభవం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శాస్త్రీయ సంగీత కళలు మన వారసత్వ సంపద అని ఆ సంపదను కాపాడు కోవాల్సిన అవసరం ఎంతగానో ఉందని పలువురు ప్రముఖులు అన్నారు. శనివారం రాజేష్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మహాలక్ష్మి వైభవం పేరిట కూచిపూడి నృత్య విభావరిని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ చౌదరి మాట్లాడుతూ శాస్త్రీయ కళలను భవిష్యత్ తరాలకు అందించడంలో సాంస్కృతిక సంస్థల పాత్ర ఎంతో కీలకమన్నారు. అంతకుముందు వివిధ అంశాలపై చక్కటి హవా భావాలతో సాగిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ జయకుమార్, డాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




**సంస్మరణ** : సీపీఎం రాష్ట్ర నాయకులు డా.జి.రఘుపాల్ సంస్మరన సభ బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో నిర్వహించారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమీషనర్ జూపల్లి నర్సింగ్‌రావును సత్కరించిన టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ జూపల్లి నర్సింగ్‌రావు పదవీ విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం గన్‌ఫౌండ్రి చిరాగ్‌లేన్‌లోని స్టాన్లీ బాలికల హైస్కూల్‌లోగల బిషప్ చిదంబరం హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.వెంకట్, సత్యనారాయణగౌడ్,స్కూల్ ఏడ్యుకేషన్ ఫోరం యూనిట్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు ఎం. భాస్కర్,ముజాహిద్,జాయింట్ సెక్రెటరిలు రమేస్, సుదర్శన్,శ్రీనివాస్‌బాబులు విచ్చేసి,ప్రత్యేకంగా నర్సింగ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు యోగి,చంద్రశేఖర్‌రెడ్డి,శ్రీకాంత్,మధుకర్,రమాకాంత్, సూర్యప్రకాష్, జాంబయ్య,మీర్జా,అనిల్,పరమేష్,మధు,రవి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రచయితగా గౌరవ డాక్టరేట్ అందుకున్న మురళీమోహన్ రాజు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఇంటర్నేషనల్ అచీవ్ మెంట్ అవార్డ్స్ మరియు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి, రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంయుక్త ఆధ్వర్యం లో తమిళనాడు రాష్ట్రం హొసూరు లోని ఫార్చ్యూన్ హోటల్ నందు వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా నెల్లూరుకు చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, సామాజిక వేత్త, ప్రముఖ రచయిత మురళీమోహన్ రాజు రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సాహిత్య, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మురళీమోహన్ రాజు గత 18 సంవత్సరాలుగా చేస్తున్న సాహిత్య సేవల్ని గుర్తిస్తూ సాహిత్య రంగంలో గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విశ్రాంత అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె.హరిదాస్, కరాటే వరల్డ్ రికార్డు హోల్డర్ డాక్టర్ కరాటే శ్రీనాథ్, విశ్రాంత అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ లయన్ ఎస్.బి..చబ్బి, విశ్రాంత డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ బి.ఎస్.అంగడి, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే మా గో రక్షణ

● చట్ట విరుద్ధంగా డంపు చేసి ఉంచిన గోవులను గోశాలలకు పంపించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ ● రాష్ట్రవ్యాప్తంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తే భాగ్యనగర్‌కు గోవులు ఎలా వచ్చాయి..? ● నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు అంటూ భయపెట్టడం పోలీసు అధికారులకు తగదు ● చట్టాన్ని అతిక్రమించి గోవులను స్మగ్లింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి ● ఇప్పటివరకు ఎన్ని గోవులు పట్టుకున్నారు.. వాటిని ఎక్కడ దాచి ఉంచారో బహిరంగంగా చెప్పాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్




సోమాజిగూడ,మేజర్‌న్యూస్ : ముక్కోటి దేవతలకు నిలయమైన గోవు రక్షణ కోసం ఎంతకైనా తెగించి పోరాడుతామని విశ్వహిందూ పరిషత్ నాయకులు స్పష్టం చేశారు. నేడు -ఆపరేషన్ గోమాత అనే పేరుతో భారీ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. భాగ్యనగరంలోని కోతకు సిద్ధంగా ఉన్న గోవులను విడిపించి తీరుతామని నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, గోరక్ష విభాగం రాష్ట్ర సహ ప్రముఖ్ రమేష్, బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు ఆదివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. నగరంలోని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, గో ప్రేమికులు, హిందూ సంఘాల నాయకులందరూ కూడా సోమవారం ఉదయం 9 గంటల వరకు కోటి లోని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయం చేరుకోవాలని వారు సూచించారు. పోలీసుల కళ్ళుగప్పి చట్ట విరుద్ధంగా తరలించిన గోవులు ఓల్డ్ సిటీలో కోతకు సిద్ధంగా ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వాటన్నిటిని విడిపించి ఆయా గోషాలలకు తరలించి తీరుతామని అన్నారు. రాష్ట్రంలో పలు గోవధ నిషేధ చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ గోహంతకులు చట్టాలను దర్జాగా అతిక్రమిస్తున్నారని నాయకులు ఆరోపించారు. అయితే ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు కూడా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలను భయపెట్టే విధంగా స్టేట్మెంట్లు ఇవ్వడం సరికాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు అంటూ డిజిపి స్టేట్మెంట్ ఇవ్వడం తాము స్వాగతిస్తున్నామని చెప్పారు. విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు చట్టపరంగానే గో రక్షణ చేస్తున్నారని వివరించారు. కానీ, గో హంతకులు చట్టాన్ని అతిక్రమించి, పోలీసుల కళ్ళుగప్పి గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నారనే విషయం తెలుసుకోవాలని సూచించారు. లేగ దూడల మూతులకు ప్లాస్టర్ వేసి రేంజ్ రోవర్, ఇన్నోవా క్రిష్టా వంటి ఖరీదైన వాహనాలలో యదేచ్ఛగా తరలిస్తున్నారని గుర్తు చేశారు. తాము ఏ రోజు కూడా చట్టాన్ని అతిక్రమించలేమని, చట్ట పరిధిలోనే గోరక్షణ చేపడతామని వారు స్పష్టం చేశారు. అయితే గో అక్రమ రవాణా విషయంలో కొంతమంది పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ సరైన రీతిలో స్పందించడం లేదని ఆరోపించారు. పైగా మీరెవరు మాకు చెప్పడానికి అంటూ దురుసుగా వ్యవహరించిన సందర్భాలు కూడా ఉన్నాయని విషయం పోలీసు ఉన్నతాధికారులు గుర్తు చేసుకోవాలని సూచించారు. ఏది ఏమైనా హిందువుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంలో తెలంగాణ ప్రభుత్వం పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బక్రీద్ సమీపిస్తున్న సందర్భంలో ఇప్పటికే వేలాది గోమాతలను భాగ్యనగరం లోని పాత నగరంలో బంధించారు అనే విషయం పోలీసులకు తెలియదా ? అని వారు ప్రశ్నించారు. ఆ గోవులను విడిపించి వాటిని గో షాలకు తరలిస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ గోమాత -కోఠి కార్యాలయం కార్యక్రమానికి హిందూ బంధువులు గో భక్తులు భారీ సంఖ్యలో హాజరుకావాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు పిలువునిచ్చారు. జిహెచ్ఎంసి ఏర్పాటుచేసిన హోల్డింగ్ పాయింట్లలో ఇప్పటివరకు ఎన్ని గోమాతలను పట్టుకున్నారు..? వాటిని ఎక్కడ ఉంచారో..? కూడా అధికారికంగా చెప్పాలని విశ్వహిందూ పరిషత్ నేతలు డిమాండ్ చేశారు.

# సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి

## నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

హైదరాబాద్,మేజర్‌న్యూస్:సీనియర్ జర్నలిస్టు, పాత్రికేయం దినపత్రిక ఎడిటర్ పెంటూకర్ శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృాఎతి చెందారు. దాదావు పాతికేళ్ళుగా జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో పని చేసిన శ్రీనివాస్ గత కొంతకాలంగా సొంత పత్రికను నడువుతున్నారు. శ్రీనివాస్ వయసు 54 సంవత్సరాలు.ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు. శ్రీనివాస్ కు మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంతాపం తెలియజేస్తూ నివాళులర్పించారు. ఆదివారం మల్కాజిగిరిలోని గౌతం నగర్ గల ఆయన నివాసం వద్ద శ్రీనివాస్ బౌతిక కాయంపై పుష్ప గుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య శ్రీనివాస్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. జర్నలిస్టుగా ఎంతో నైపుణ్యంతో చురుగ్గా పనిచేస్తున్న శ్రీనివాస్ ఆరు నెలల క్రితం హఠాత్తుగా స్పృాఎహ కోల్పోయి పడిపోయారు. రక్తహీనత కరణంగా శ్రీనివాస్ అనారోగ్యం క్షణించిందని, వైద్య చికిత్సలు చేయించినప్పటికీ ఆయన ఆరోగ్యం మెరుగుపడలేదని,నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రాత్ర చనిపోయారని కుటుంబసభ్యులు చెప్పారు. జర్నలిజమే ఊపిరిగా అదే వృాఎత్తిని నమ్ముకుని దాదావు పాతిళ్లుగా వివిధ పత్రికల్లో పని చేసి, ప్రస్తుతం తన సొంత పత్రిక 'పాత్రికేయం' దిన పత్రికను నడువుతున్నారు. శ్రీనివాస్ అనారోగ్యానికి గురై చనిపోవడం బాధాకరమని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు. పాతికేళ్ళుగా కలాన్ని నమ్ముకొని జర్నలిస్టుగానే కొనసాగిన శ్రీనివాస్ జీవితంల అనేక కష్టాలమయం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తన వృాఎత్తిని, సొంత పత్రికను నిరంతరంగా కొనసాగిస్తూ సమాజానికి సేవలందించారని మామిడి సోమయ్య తెలిపారు. శ్రీనివాస్ అకాల మరణం చాలా బాధాకరని పేర్కొంటూ, ఆయన మృాఎతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ



సానుభూతి తెలియజేశారు. మామిడి సోమయ్యతో పాటు జర్నలిస్టులు పద్మారావు,యువశక్తి కృాఎష్ణారెడ్డి, న్యూస్ భూమ్ మూర్తి, తెలుగు భావుట సత్యం, జగదీశ్వర్ రెడ్డి తదితరులు శ్రీనివాస్ బౌతిక కాయానికి నివాళులర్పించారు. **శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి :** పాతికేళ్ళుగా జర్నలిస్టుగా పని చేసి అనారోగ్యంతో చనిపోయిన శ్రీనివాస్ కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయమని, అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు. చాలాకాలం వివిధ పత్రికల్లో పని చేసి సొంత పత్రికను నడువుతున్న శ్రీనివాస్ ఇన్నేళ్ళు ఏమీ సంపాదించుకోలేదని, పైగా పత్రిక నిర్వహణ కోసం తన సొంతింటిని అమ్ముకుని అద్దె ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. సమాజం కోసం జర్నలిస్టుగా అంకిత భావంతో పని చేసిన శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు.

## నూతన సిఐ మహేష్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మిట్టకంటి సత్తిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన నూతన సి.ఐ తోట మహేష్ గౌడ్‌ను బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమ నాయకులు మిట్టకంటి సత్తిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐకి పుష్ప గుచ్చాలు అందజేసి వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాలనీల వాసుల బధ్రత విషయంలో నూతన సి.ఐ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతారని పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిబద్రతల పరిర క్షణకు, నేరాల నియంత్రణ కోసం ముందుకు సాగుతారని ఈ సందర్భంగా మిట్టకంటి సత్తి రెడ్డి ఆకాంక్షించారు. సి.ఐను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రదీప్‌రెడ్డి, సుమంత్, సాయికుమార్, అభినవ్ ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేయాలి

### -బిజెపి సనత్ నగర్ అధ్యక్షుడు సిర్మని నరేశ్ ముదిరాజ్



సనత్ నగర్,మేజర్ న్యూస్:సనత్ నగర్ డివిజనులో బిజెపి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేయాలని బిజెపి డివిజన్ అధ్యక్షుడు సిర్మనీ నరేశ్ ముదిరాజ్ పిలువునిచ్చారు.పార్టీ డివిజన్ కార్యవర్గాన్ని ప్రకటించిన సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ నూతన ఉపాధ్యక్షులు ఆర్.ఐలయ్య,పి.వంశీకృాఎష్ణ,ఎం.మురళి కిశోర్,కెవి సుబ్బారావు,ప్రధాన కార్యదర్శులు కలవల సుధాకర్ ముదిరాజ్,వి.సత్యానారాయణ,కార్యదర్శులు బి.సన్నీరాజ్,వి.మాధవి,జి.చిన్నమ్మ, సప్నా గుప్తా,కోశాధికారి ఎన్.విశ్వనాథ్ రెడ్డి,33 మంది కార్యనిర్వాహక సభ్యులకు శుభాకాంక్షలను తెలియజేశారు.బాధ్యతలు స్వీకరించిన అందరిపై పార్టీ నమ్మకం ఉంచిందన్నారు.ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన కర్తవ్యం ప్రతిఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.సీనియర్ నాయకుల సలహాలు,సూచనలను పాటిస్తూ,పార్టీ కార్యకర్తలను సమన్వయపరచుకుంటూ ముందుకు సాగాలని నూతన కార్యవర్గ సభ్యులను కోరారు.ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి పని చేద్దామని పిలువునిచ్చారు

## 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం, మేజర్ న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం, అను బంధ సంఘాలైన బిసి విద్యార్ధి, యువజన, మహి ళ, ఉద్యోగ, బిసి కుల సంఘాల జెఎసి ఆధ్వర్యం లో ఆదివారం నగరలలోని కళింగ భవన్‌లో బిసిల విస్తృత స్తాయి సమావేశం జరిగింది. బిసి సంక్షేమ సంఘం నాయకులు, బిసి కుల సంఘాల నాయకులు పాల్గొన్న ఈ సమావేవంలో అఖిల భారత వితశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీలో చేసిన 42 శాతం బిసి రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలని, తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్‌లో చేర్చాలని సమావేశంలో నాయకులు తీర్మాణించారు. వచ్చే జనాభా లెక్కలతో పాటు దేశ వ్యాప్తంగా సమగ్ర కులగణన చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్తాగతిస్తున్నామ,ఇ ఆలస్యంగానైనా బిసి పోరాటానికి స్పందించి సానుకూల నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీకి సమావేశం ధన్యవాదాలు తెలియజేసింది. బిసిలపై కేంద్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి చేరిన 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లును తక్షణమే ఆమోదించి చట్ట రూపంలో తేవాలన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో పాల్గొన్న నాయకులంతా డిమాండ్ చేశారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072